

దండేపల్లి : నెల్కివెంకటాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మంచిర్యాల టౌన్ : లక్ష్మీనగర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే దివాకరావు

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దివాకర్‌రావు
- అన్ని మండలాల్లో ముమ్మర ప్రచారం
- బీఆర్ఎస్‌లో చేరికలు

మంచిర్యాలటౌన్, నవంబర్ 5: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే మరింత అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ మంచిర్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. ఆదివారం మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు రాజీవ్ నగర్, 28వ వార్డు లక్ష్మీనగర్‌లో ఆయన ఇంటింటా ప్రచారం చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకూ వివరిస్తూ ముందుకు వెళ్లారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణలో జరుగుతున్న గణనీయమైన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు ఇష్టారాజ్యంగా మాట్లాడుతూ అడ్డగోలుగా అబద్ధాలు మాట్లాడుతున్నారని తెలిపారు. ఎప్పుడూ రాని ప్రతిపక్ష నాయకులు ఎన్నికల సమయంలో మీ ముందుకు వచ్చి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, వారిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఇతర రాష్ట్రాల అధికారులు, నాయకులు ఇక్కడ అమలవుతున్న పథకాలను స్టడీచేసి వారి రాష్ట్రాల్లో అమలు చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. పుట్టిన పసి బిడ్డనుంచి ముసలోళ్ల దాకా ప్రతి పేద కుటుంబానికీ వివిధ రూపాల్లో ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలంతా ఆనందంగా ఉన్నారని అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పింఛన్లు, రైతు బీమా, రైతు బంధు, కుల వృత్తుల వారికి రుణాలు, దళితబంధు, కేసీఆర్ కిట్, తదితర పథకాలు అమలు అవుతున్నాయని చెప్పారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అత్యద్భుతంగా ఉన్నదని, మూడోసారి అధికారంలోకి రాగానే కొత్తగా పేర్కొన్న పథకాలను అమలు చేస్తారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నందునే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ఈ విషయాన్ని అందరూ గమనించాలని కోరారు. ఒకవేళ మీ ఓటు ఇతర పార్టీలకు వేస్తే మీరు కష్టాల్లో పడినట్లేనని, కరెంటు ఇవ్వరని, నీళ్లు ఇవ్వరని, పథకాలన్నింటికీ మంగళం పాడుతారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కౌన్సిలర్లు పల్లపు సాయిభార్గవి, బుద్ధార్థి సత్తమ్మ, పోరెడ్డి రాజు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదెసత్యం, నాయకులు పల్లపు తిరుపతి, కొండాల్‌రావు, కార్యూరి చంద్రమౌళి, జూపాక సుధీర్, రవీందర్‌రావు, నాంపల్లి శ్రీనివాస్, సాగర్‌యాదవ్, పల్లపు రాజు, తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాల టౌన్ : మంచిర్యాలలోని లక్ష్మీనగర్‌లో మహిళా కార్యకర్తలతో ఎమ్మెల్యే దివాకర్‌రావు



మంచిర్యాలటౌన్ : రాజీవ్‌నగర్‌లో మహిళ కు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

**బీఆర్ఎస్ పార్టీలో చేరికలు**

సీసీసీ నస్పూర్, నవంబర్ 5: నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డుకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వార్డు పరిధిలోని రాంనగర్‌లో కౌన్సిలర్ బేర సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన దాదాపు 100మంది బీఆర్ఎస్‌లో చేరారు. మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారంతా బీఆర్ఎస్ విజయానికి కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గర్శె రామస్వామి, కొంగల నర్సింహారెడ్డి, నాగిరెడ్డి రాజిరెడ్డి, ఆకుల సతీశ్, బత్తుల వాసు, గోపతి సతీశ్, దొమ్మటి సతీశ్, కొంగల ఈశ్వర్, రంగు అరుణ్, ఎంబడి అంజయ్య, ఎగ్గడి చంద్రయ్య, తదితరులున్నారు.

**దండేపల్లి మండలంలో..**

దండేపల్లి, నవంబర్ 5: దండేపల్లి మండలంలోని నెల్కివెంకటాపూర్, కన్నెపల్లి గ్రామాల్లో మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థి నడిపెల్లి దివాకర్‌రావుకు మద్దతుగా ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తును మరిచిపోవద్దని ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోరిశెట్టి సుధాకర్, సురేశ్, సతీశ్, భీంరావు, కిరణ్, తిరుపతి, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

**6వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారం..**

లక్షెట్టిపేట, నవంబర్ 5: పట్టణ మున్సిపాలిటీలోని 6వ వార్డులో మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. పట్టణం అభివృద్ధి కావాలంటే అది కేవలం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమవుతుందని తెలిపారు. గత కాంగ్రెస్, టీడీపీ పాలకులు దశాబ్దాలుగా పరిపాలించిన కూడా తెలంగాణ ప్రాంతానికి తెలంగాణ ప్రజలకు ఎలాంటి ఉపయోగం చేకూర్చలేదని తెలిపారు. స్వరాష్ట్రం సాధించాక తెలంగాణ ప్రజల కష్టాలను సీఎం కేసీఆర్ తీర్చారని, దేశంలో ఎక్కడా లేని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అటు రైతులకు ఇటు పేదలకు ఉపయోగకరంగా ఉండే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడన్నారు. మళ్లీ మనం ఇతర పార్టీలకు తెలంగాణ రాష్ట్రానికి కట్టబెడితే కష్టాలు తప్ప మనకు ఏమీ మిగలవన్నారు. వచ్చే ఐదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేయనున్న సంక్షేమ పథకాల మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, పార్టీ పట్టణ అద్యక్షుడు పాదం శ్రీనివాస్, కౌన్సిలర్లు చాతరాజు రాజన్న, సురేశ్ నాయక్, మాజీ సర్పంచ్ బాకం లచ్చన్న, కో ఆప్షన్ సభ్యులు నూనె ప్రవీణ్, షాహెద్ అలీతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కవ్వాల్ బీఆర్ఎస్ పార్టీ ప్రచారం**

జన్నారం, నవంబర్ 5 : మండలంలోని కవ్వాల్‌లో మండల కో ఆప్షన్ సభ్యుడు మున్వర్‌అలీఖాన్, సీనియర్‌నాయకుడు ఫజల్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ అమలు చేస్తున్న పథకాలతో పాటుగా ప్రస్తుతం కేసీఆర్ ఇచ్చిన హామీలను ప్రజలకు వివరించారు. మళ్లీ బీఆర్ఎస్‌కే ఓటు వేసి ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన గ్రామ కమిటీ అధ్యక్షుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లక్షెట్టిపేట : 6వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



జన్నారం : కవ్వాల్ గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు

- కలెక్టర్ బదావత్ సంతోష్



మాట్లాడుతున్న కలెక్టర్ బీ సంతోష్

నస్పూర్, నవంబర్ 5 : పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు భారత ఎన్నికల సంఘం ఫారం 12 డీ ద్వారా అవకాశాన్ని కల్పించిందన్లి కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, వైద్య ఆరోగ్య శాఖ, రోడ్డు రవాణా సంస్థ, రైల్వేలు, విద్యుత్ శక్తి, భారత ఆహార సంస్థ, పౌరసరఫరాలు, బీఎస్ఎన్ఎల్, అగ్నిమాపక శాఖల సిబ్బంది,ఎన్నికల నిర్వహిస్తున్న వారు తప్పనిసరిగా పోస్టల్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. సంబంధిత రిటర్నింగ్ అధికారుల వద్ద పూర్తి సమాచారం ఉంటుందని, ఫారం 12డీ కోసం డీపీవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు. మీడియాకు చెందిన వారు ఐడీ కార్డు, అక్రిడిటేషన్ జిరాక్సలతో జిల్లాపౌర సంబంధాల అధికారి కార్యాలయంలో పూర్తిచేసిన ఫారాలు ఈ నెల 6న సాయంత్రం 4 గంటలలోగా అందజేయాలన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

**-మంచిర్యాల ఏసీపీ తిరుపతిరెడ్డి**



కవ్వాల్‌లో మాట్లాడుతున్న ఏసీపీ తిరుపతిరెడ్డి

జన్నారం, నవంబర్ 5 : నవంబర్ 30న జరిగే శాసన సభ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని మంచిర్యాల ఏసీపీ తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో కొత్తపేట, హాస్టల్‌తండా, బంగారుతండా గ్రామానికి చెందిన ప్రజలతో నిర్వహించి ప్రజ చైతన్యం భాగంగా పోలీసులు నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. ఎన్నికల వేళ పార్టీల పేరుతో కొట్లాడటం, ఇతరులను దూషించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ తమకున్న ఓటు హక్కును వినియోగించుకోవాలని, నాయకుల మాటలు విని ఇతరులతో గొడవలు పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట సీఐ కృష్ణ, ఎస్ఐ సతీశ్, కవ్వాల్, కొత్తపేట, హాస్టల్‌తండా, బంగారుతండా గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు

## జోనల్ స్థాయి ఎస్‌జీఎఫ్ క్యారమ్స్ పోటీలకు ఎంపిక




జోనల్ స్థాయికి ఎంపికైన విద్యార్థులు

మంచిర్యాల అర్బన్, నవంబర్ 5 : జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14, 17 బాల, బాలికల జిల్లా స్థాయి సెలక్షన్స్ పోటీలు ముగిశాయని ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పీ పరిమళ తెలిపారు. రాజయ్య, ప్రేం, మహేందర్, సంతోష్, రమేశ్, శ్రీకాంత్, దేవేందర్, రాజేశ్, వామన్, సంతోష్, మల్లిక, శారద జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చి జోనల్ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను డీఈవో యాదయ్య అభినందించారు.

## గుడుంబా తయారీ సామగ్రి పట్టివేత

నెన్నెల, నవంబర్ 5 : నెన్నెల మండలంలోని శ్రావణపల్లి సమీపంలోని మామిడితోటలో గుడుంబా తయారీకి సామగ్రిని పట్టుకున్నట్లు నెన్నెల ఎస్ఐ శ్యామ్ పటేల్ తెలిపారు. చెన్నూర్ ఎక్సైజ్ సిబ్బంది పోలీస్ సిబ్బందితో తనిఖీలు నిర్వహించగా నాటుసారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన 420 కిలోల బెల్లం, 3 కేజీల పటిక పట్టుకోవడంతో పాటు 50 లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేసినట్లు వివరించారు.

## ముగిసిన భాగవతా సప్తాహం

కన్నెపల్లి, నవంబర్ 5 : కన్నెపల్లి మండలంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆరు రోజులుగా కొనసాగుతున్న భాగవతా సప్తాహం ఆదివారంతో ముగిసింది. భాగవతా సప్తాహ ప్రవచనాన్ని మార్పక సత్యనారాయణ అద్భుతంగా భక్తులకు వినిపించారు. చివరి రోజు భాగవతా గ్రంథానికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.